బాలల ఆరోగ్యకర భవిష్యత్తే ధ్యేయంగా కృషి చేయాలి

ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్‌మోహన్

విశాలాంధ్ర-బెలగాం : బాలల ఆరోగ్యకర భవిష్యత్తే ద్యేయంగా కృషి చేయాలని (ఆర్.బి.ఎస్.కె) రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ రోజూ కేంద్రంలో 4డి సమస్యలైన ఎదుగుదల క్రమంలో పుట్టుకతో సంభవించే ఆరోగ్య సమస్యలు, లోపాలు, వైకల్యాలతో ఎంత మంది పిల్లలకు వైద్య సేవలందిస్తున్నారు, ఏ మేరకు పురోగతి ఉంటుంది సిబ్బందిని ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. గ్రహణం మొర్రి, డౌన్స్ సింర్రోమ్, సి.హెచ్.డి, వంకర పాదాలు, దృష్టి, వినికిడి, సంభాషణ, మానసిక సమస్యలు, ఆటిజం, ఆర్‌ఓపి, దంత నిర్మాణం, నరాలు, కండర బలహీనత సమస్యలతో కేంద్రానికి తీసుకొస్తున్న బాలలకు తగు చికిత్సా నిర్వహణ, పర్యవేక్షణ, ఇంటర్వెన్షన్స్‌తో వారి ఆరోగ్యం మెరుగు పడేలా వైద్య సేవందించాలని తద్వారా బాలల భవిష్యత్ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పారదర్శకంగా నిర్వహిస్తూ పిల్లలు, బాలల్లో 4డి లు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ వైద్యులు డా. కె. సౌజన్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధికి అడ్డం... లింగ వివక్షత : డీఆర్డీఏ పీడీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : సమాజము అభివృద్ధి చెందాలన్న, అన్ని రంగాల్లో విజయకేతనం ఎగరవేయాలన్నా ,దానికి లింగ వివక్షత ఉండకూడదని నేటి పోటీ ప్రపంచంలో స్త్రీ పురుషులు సమానంగా అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతున్నారని డిఆర్డీఏ పిడి సుధారాణి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నయా చేతన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు జరిగింది. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళలకు, వివోఏ గ్రూప్ సభ్యులకు, అలాగే వెలుగు సీసీలు ,ఏపిఎంలకు నయా చేతన్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా నయా చేతన్ యొక్క ఉద్దేశాన్ని పిడి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రధానంగా లింగ వివక్ష నిర్మూలించడానికి పేర్కొన్నారు. స్త్రీ పురుషులు సమానంగా అన్ని రంగాల్లో ప్రతిభ చూపించి విజయాలు సాధిస్తున్నారని గతంలో స్త్రీలు అంటే చిన్న చూపు ఉండేదని అన్నారు. ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్నాయని, ఇటీవల జరిగిన దేశ సరిహద్దులో యుద్ధంలో పాల్గొని వారి ఆధ్వర్యంలోనే పాకిస్తాన్పై భారత ఆర్మీ బృందం విజయం సాధించిన విషయాన్ని గొప్పగా గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా అంతరిక్షంలో అడుగుపెట్టి మహిళలకు ఉన్న సత్తాను చూపించారని అలాగే మహిళల ప్రపంచకప్ ను కూడా దక్కించుకొని మహిళల యొక్క ఘనతను దేశం నలుమూలలు చాటారన్నారు. లింగ వివక్షత మూలంగా అభివృద్ధి కుంటుపడుతుందని అది మంచిది కాదని హితో పలికారు. నయా చేతన్ కార్యక్రమం డిసెంబర్ 23వ తేదీ వరకు జరుగుతుందని ఇందులో అవగాహన కల్పించేందుకు నాలుగు బృందాలు నాలుగు వారాలు పాటు పాల్గొంటాయి అన్నారు. తొలివారం లింగ వివక్షత పై అవగాహన, రెండో వారం విద్య యొక్క గొప్పతనం వివరించడం, మూడో వారం బాల్యవివాహాల నిర్మూలన ప్రధానంగా జరుగుతాయి అన్నారు.

పొలం పిలుస్తోందిలో 'రైతన్న మీకోసం'

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : రైతులు ఆదాయం వచ్చే పంటలను వేసుకోవాలని సాగు ఖర్చులు తగ్గించుకుని అదనపు ఆదాయం పొందే దిశగా ప్రణాళికలు రూపొందించడానికి తద్వారా వ్యవసాయ ఆదాయం మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందించడానికి ఉద్దేశించిందే రైతన్న మీకోసం కార్యక్రమం అని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. సరే వలస ఎగువ శీల గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో సాగు సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న దిగుబడి తక్కువగా ఉంటుందని ప్రత్యామ్నాయంగా గంటెలు చోడి విత్తనాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వర్షాధారంగా ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న సాగువలన ఆదాయం తక్కువగా ఉంటుందని చిరుధాన్యాలకు ప్రభుత్వం మంచి మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం యువత ఉపాధి కోసం ప్రత్యేక సబ్సిడీ రుణాలను అందిస్తుందని అన్నారు. పిండి మిల్లులు చిన్న ధాన్యం మరలు చింతపండు వలిచే యంత్రాలు వంటి వాటి ద్వారా ఆదాయం పొందవచ్చని గ్రామంలో యువతకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఎస్సీ మరియు ఎస్టీ రైతులకు ప్రభుత్వం 100% సబ్సిడీతో డ్రిప్ సదుపాయం కల్పిస్తుందని డ్రిప్ ద్వారా 15% వరకు అధిక దిగుబడి పొందవచ్చు అని నీతి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నూరాణి గోపాలకృష్ణ మరియు పశు సంవర్ధక శాఖ సహాయకులు మరియు ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి



విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు తెలిపారు. మండలంలో రైతులు వరి కోతలు పూర్తి చేసి ధాన్యం సిద్ధంగా ఉన్నప్పటికీ కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మరికొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. రైతులకుగోను సంచులు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. మండలంలో యంత్రాల ద్వారా తయారవుతున్న ధాన్యం దళారుల ద్వారా ఇతర జిల్లాలకు తరలిపోతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్‌కు వినతి పత్రానంద చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రెడ్డి లక్ష్మనాయుడు, బి.అప్పారావు, ఉపాధ్యక్షులు, చిట్టి సూర్యనారాయణ, మండల అధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి. సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ, రైతులు బల్ల నారాయణ స్వామి, మూడడ్ల రాఘవ, రెడ్డి సింహాచలం, చంద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, తహసీల్దార్ ఎం.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రశాంతంగా బడ్జెట్ సమావేశం ముగిసింది. మంగళవారం ఎంపీడీవో సత్యం అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. ఇందులో గాను 2025 బి 26 ఏడది బడ్జెట్ వివరాలను సభ్యులకు ఎంపిడిఓ సత్యం స్వయంగా చదివి వినిపించారు. అలాగే రానున్న ఏడాది అంచనా బడ్జెట్లో కూడా ఫారం సభ్యులకు వివరించారు. ఈ బడ్జెట్ సమావేశానికి ఎంపీపీ శోభారాణితో పాటు జడ్పిటిసి బలగ రేవతి ఎంపీటీసీలు, ఫారం సభ్యులు పూర్తిస్థాయిలో హాజరై వారి మద్దతును తెలుపుతూ ఏకీభవించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ప్రజాభివృద్ధి పనులకు కేటాయించి మండల అభివృద్ధికి దోహదపడాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో పారిశుద్ధ్య పనులు నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి సూచించారు. మంగళవారం ఉదయం ఏగులవాడ పంచాయతీలో ఐవిఆర్ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయం కార్యదర్శి, సిబ్బందికి సూచనలు చేశారు. చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విడదీసి సంపద తయారీపై అవగాహన కల్పించారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పటిష్టంగా అమలుచేయాలని కోరారు.

మక్కువ ఆదర్శ పాఠశాల విద్యార్థులు బొబ్బిలి కోట సందర్శన

విశాలాంధ్ర-మక్కువ : ఆదర్శ పాఠశాల నుండి మొత్తం 53 (6వ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులు) మంది విద్యార్థులు మరియు 5గురు ఉపాధ్యాయులు మ్యాథ్స్ సైన్స్ సోషల్ ఉపాధ్యాయులు) కలిసి చారిత్రక ప్రాధాన్యమున్న బొబ్బిలి కోటను సందర్శించారు. ఈ యాత్రలో విద్యార్థులు కోట నిర్మాణ శైలి, బొబ్బిలి-విజయనగరం యుద్ధ చరిత్ర, రాజవంశాల పరిపాలన, మరియు పూర్వ కాలపు సంస్కృతి గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గురువుల మార్గదర్శకతలో విద్యార్థులు కోటలోని ముఖ్య నిర్మాణాలు, రహస్య మార్గాలు, రక్షణ గోడలు మరియు చారిత్రక స్థలాలను పరిశీలించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తి, పరిశీలనా నైపుణ్యాలు, జట్టు భావన, మరియు వారసత్వ పరిరక్షణపై అవగాహన పెరిగాయి. ఈ విద్యా యాత్ర విద్యార్థులలో జ్ఞానాన్ని విస్తరించడమే కాక, భారతీయ చరిత్ర, సంస్కృతి, వీరత్వంపై గౌరవభావాన్ని మరింత పెంపొందించింది.

ఇళ్లల్లో అంగన్వాడీ సరుకుల నిల్వలు...!

- కార్యకర్తల తీరుపై గ్రామస్తుల మండిపాటు

-తాళ్లబురిడీ కేంద్రాల్లో అవకతవకలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాల్సిన అంగన్వాడీ కేంద్రంలోని సరుకులను ఆయా కేంద్రాల్లో నిల్వ చేయకుండా ఇష్టానుసారంగా వారి వారి సొంత ఇంట్లో నిల్వ చేస్తూ దర్జాగా బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయమై ఆయా అంగన్వాడీ కార్యకర్తలకు గ్రామ యువకులు చిన్నారుల తల్లిదండ్రులు గర్భిణీలు ఎన్నిసార్లు నిలదీసి అడిగిన వారి తీరులో మార్పు రాలేదు. కొందరు కార్యకర్తలు అయితే కేంద్రంలో అంగన్వాడీ సరుకులకు భద్రత లేదని అందుకే తమ తమ ఇంట్లో ఉంచుకొని సరుకులు పంపిణీ చేస్తున్నామని చెబుతుంటారు. కేవలం అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న సరుకులను అమ్ముకునేందుకే కార్యకర్తలు ఈ విధంగా చేస్తున్నారని గ్రామ యువత బలంగా ఆరోపిస్తున్నారు ఇదే విషయాన్ని ఇటీవల గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి కూడా కొందరు మౌఖికంగా తీసుకువెళ్లారు. ఈ తాతంగమంతా మండల కేంద్రానికి సమీపంలో ఉన్న తాళ్లబురిడి పంచాయతీలో జరుగుతున్న బాగోతం. వాస్తవానికి ఈ పంచాయతీ జనాభా ఆధారంగా 5 అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయి. ఇందులో గొల్ల వీధి గ్రామ ప్రాథమిక పాఠశాల వద్ద సబ్ సెంటర్ ప్రక్కన ఈదురుగా గ్రంథాలయం ప్రక్కన ఇలా అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి వీరంతా ఒకే మాట మీద నడుస్తూ కేంద్రాలకు వస్తున్న సరుకులను వారి వారి సొంత ఇంట్లో ఉంచి నామమాత్రంగా కొన్ని కొన్ని పంపిణీ చేసి మిగిలిన వాటిని బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ప్రధానంగా కేంద్రాలకు వచ్చే గుడ్లు, పాలు, కందిపప్పు, బెల్లం చెక్కిలు, వంటివి ఇదేచగా తాళ్లబరిడిలోని చిల్లర దుకాణాల్లో దర్శనమిస్తుంటాయి. వీటితో పాటు గర్భిణీలకు రక్తహీనత లేకుండా ఇవ్వాల్సిన టేక్ హెూమ్ రేషన్ సరుకులు కూడా ఆయా గర్భిణీలకు సక్రమంగా ఇవ్వకుండా వాటిని కూడా ఏదో విక్రయించుకుంటున్నారు. ఎవరైనా జోక్యం చేసుకునే ప్రశ్నించి అడిగితే ఈ నెలకు సరుకులు రాలేదని వచ్చే నెలలో ఇస్తామని పూర్తిస్థాయిలో కందిపప్పు పాలు గుడ్లు ఇంకా రావాల్సి ఉందని కాలం దాటవేస్తున్నారన్నది బాధితుల వాదన. సరుకుల విషయం ఈ విధంగా ఉంటే కేంద్రాలు కూడా సక్రమంగా సమయానికి తెరవకుండా మొండిగా వ్యవహరిస్తున్నారు. ఏ కేంద్రం ఎప్పుడు తెరుస్తారో ...?ఎప్పుడు మూసేస్తారో...? ఎంతమంది చిన్నారులకు పౌష్టికాహారం ఇస్తున్నారో ...?ఎంతమంది లబ్ధిదారులు గర్భిణీలు ఉన్నారో తదితర రికార్డుల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటుంది. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా గర్భిణీలకు ఫేస్ క్యాచర్ చేసి వారికి సరుకులు అందజేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం అన్ని విరుద్ధంగా జరుగుతుంటాయి. అంగన్వాడీ కార్యకర్తలు అందరూ స్థానికులు కావడం ,రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఇష్టానుసారంగా వీరు వ్యవహరిస్తున్నారు. శాఖ పరంగా ఉన్నతాధికారులు ,సూపర్వైజర్ల పర్యవేక్షణ కూడా తాళ్ల బురిడి అంగన్వాడీ కేంద్రాల పై లేకపోవడం విచారకరం. అంగన్వాడి కేంద్రంలోని సరుకులు బ్లాక్ మార్కెట్లోకి తరలించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్యకర్తలపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని గ్రామ యువత కోరుతున్నారు ఇప్పటికి దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు కూడా వారు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది.

జనసేన పార్టీ బలోపేతం, అభివృద్ధి ధ్యేయంగా గ్రామాల్లో విస్తృత పర్యటన

జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ పంచాయతీ పరిధి గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతం, అభివృద్ధి ధ్యేయంగా పంచాయతీలో విస్తృత పర్యటన ప్రారంభించిన జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పంచాయితీలోప్రతి గ్రామమునకు పర్యటిస్తూ పార్టీ బలోపేతం, ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ అభిప్రాయాలు స్వీకరిస్తున్నానునని ఆయన అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం నిరుద్యోగం మౌలిక సదుపాయాలు పేదలకు గృహాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలియజేశారు. ప్రజలు ఆశయాలను ప్రతిబింబిస్తూ ఈ పర్యటన ద్వారా జన సైనికుడు ప్రజలు మద్దతును కూడగడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యున్నత స్థాయిలో విజయం సాధించేందుకు పట్టుదలతో పనిచేసే సంకల్పంతో గ్రామాల్లో పర్యటన కొనసాగుతుందని ఆయన వ్యక్తం చేశారు.

రైతన్నను రారాజుగా చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : రైతన్నను రారాజుగా చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి.సుబ్బారావు అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ పెదపాడు గ్రామంలో మంగళవారం పోతంగి పంచాయితీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈశ్వరి ఆధ్వర్యంలో రైతుఇంటింటికి వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రైతన్నను రారాజుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుపరుస్తున్న సందేశాన్ని ప్రతి ఒక్క రైతు పాటించి ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని చెప్పారు. గిరి రైతులు నూతన సాగు విధానాలను ఆచరించడంతోపాటు రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించడం, నీటి లబ్ధిదారుగా పంట సాగులో నూతన సాగు పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఇదే క్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులకు వివరించి ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే రైతంగ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ భాస్కరరావు, పోతంగి పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమరాజు మండల టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంను జిల్లాగా ప్రకటించడం పట్ల హర్షం

విశాలాంధ్ర-చింతూరు : రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేయడంతో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జమాల్‌ఖాన్, పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, కూటమి నాయకులకు జిల్లా ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టికి పదేపదే తీసుకువెళ్లి సహకరించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటు నిర్ణయం విలీన మండలాల అభివృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని ఆయన తెలిపారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే నెహ్రూ

విశాలాంధ్ర-దేవీపట్నం : గోకవరం శివారు కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ ఆర్ అండ్ ఆర్ కాలనీలో గ్రీన్ అండ్ క్లీన్‌లో కాలనీ ముఖ ద్వారంవద్ద మంగళవారం సుందరీకరణ అనే గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. పోలవరం నిర్వాసితులను అన్ని విధాల ఆదు కుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంకా నిర్మాణంలో ఉన్న పూడిపల్లి, దేవీపట్నం నిర్వాసిత కాలనీల దుస్థితిని ఆయన దృష్టికి కూటమి నాయకులు తీసుకొచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని భరోసా ఇచ్చారు. తాగునీరు సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆసరాగా వైఎస్ఆర్సిపి నాయకులు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని జీనబాడు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రెండు రోజుల క్రితం రైవాడ జలాశయంలో నాటు పడవ బోల్తా పడి గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు వారి మృతదేహాలను గాలింపు చర్యలో అనంతగిరి వైఎస్ఆర్సిపి నాయకులు బాసటగా నిలిచారు. అరకులోయ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆదేశాలమేరకు అనంతగిరి ఎంపీపీ లిశెట్టి నీలవేణి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావులి, వాలాసి సర్పంచ్ సేంబి సన్యాసిరావు క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సోమన్న బీసీ సెల్ అధ్యక్షులు లిచందుపట్నాయక్‌లి తదితరులు మంగళవారం జీనబాడు గ్రామానికి వెళ్లి బాధ్యత కుటుంబాలను పరామర్శించడంతోపాటు గాలింపు చర్యలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. రెండు రోజులుగా మృతదేహాల కోసం గాలింపు చర్య చేపడుతున్నప్పటికీ వాటి ఆచూకీలభ్యం కాకపోవడంతో అరకులోయ శాసనసభ్యులు లిరేగం మత్స్యలింగంతో కలెక్టర్‌ను సంప్రదించి నేవీ బృందాలను తీసుకొని వచ్చేందుకు ప్రయత్నం చేశారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులతో మాట్లాడి వాచర్ అప్పలరాజు కుటుంబానికి న్యాయం చేసేలా సంప్రదింపులు చేశారు. ఇదిలాఉండగా మంగళవారం మధ్యాహ్నంకి అప్పలరాజు మృతదేహం లభ్యమయింది. గల్లంతైనవారిలో ముగ్గురిలో రెండు మృతదేహాలు లభ్యంకాగా దగ్గర రమేష్ కోసం గాలింపు చర్యలను చేపడుతున్నారు. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతుండగా మంగళవారం సాయంత్రానికి రమేష్ మృత దేహం లభ్యం కాకపోతే నేవీ బృందాలను తీసుకుని వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు అనంతగిరి వైఎస్ఆర్సిపి నాయకులు ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. అదేవిధంగా ఈ ఘటనలో మృతిచెందిన మూడు కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలతో త్వరలో కలెక్టర్‌ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తామరబ్బా సర్పంచ్ టోకూరు రామకృష్ణ జీనబాడు సర్పంచ్ ప్రతినిధి గంగునాయుడు స్థానిక ఎంపీటీసీ వెంకటలక్ష్మి రాంబాబు, వైస్ ఎంపీపీ ప్రతినిధి భాదం నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు సిరగం గణేష్ దుంబరి రమేష్, పాంగి కోటేశ్వరరావు, పాంగికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపిఆర్‌టిడబ్ల్యూ(బాలురు) పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో టిఆర్‌సి గ్రామంలో ఏ.పీ.ఆర్.టి.డబ్ల్యూ (బాలుర) పాఠశాలలో డాక్టర్ పసుపులేటి నారాయణరావు, హెల్త్ సూపర్ వైజర్ యస్.త్రినాథ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కాచిచల్లార్చిన వేడి నీటిని తాగాలని పలు జాగ్రత్తలు చెప్పారు. చేతులను శుభ్రం ఉంచుకోవాలని సూచించారు. అనంతరం భోజనశాలతో పాటు మరుగుదొడ్లను పరశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, హెల్త్ సూపర్ వైజర్ యస్.త్రినాథ్, స్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ సెక్రటరీ మర్రి.గౌరమ్మ, సంచార చికిత్స డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉషా ఆశా కార్యకర్తలు కరుణామణి, సుమిత్ర, సంగీత, తులసి, చందు పాల్గొన్నారు.

జిసిసి హమాలీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండుబాబు

విశాలాంధ్ర-పాడేరు : గిరిజన సహకార సంస్థలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండుబాబు అన్నారు. మంగళవారం అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎ ఎస్ దినేష్‌కుమార్‌ని కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా జీసీసీ యందు ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద హమాలీ కార్మికులు సుమారు 35 నుండి 40 సంవత్సరాలుగా ప్రజలకు బియ్యం, పంచదార, కందిపప్పు, మిడ్ డే మీల్స్ అలాగే పాఠశాల వసతి గృహాల్లో, డీఆర్ డిపోలకు సరకులు సరఫరా చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ హమాలీలకు గుర్తింపు లేదన్నారు. కరోనా, తుపాను వంటి విపత్తులలో కూడా సరకులు అందించామన్నారు.అలాగే ప్రభుత్వంనకు, అధికారులకు మంచి పేరు తెచ్చే విధంగా హమాలీ కార్మికులు పనులు చేశామన్నారు. కానీ నేటికీ కూలీలుగానే ఉన్నామన్నారు.ప్రభుత్వం మారినా, అధికారులు మారినా కార్మికుల తలరాతలు మారడంలేదన్నారు. హమాలీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా 5 నుండి 10 లక్షలు ఇవ్వాలని, ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే అక్టోబర్ నెల పనిచేసిన కూలీ డబ్బులు నేటి వరకు ఇవ్వలేదని కలెక్టరేట్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సనుకూలంగా స్పందించిన కలెక్టర్ మీ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారమాయే విధంగా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చందు, వెంకటేష్, శ్రీను బాబు, గౌరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జావెలిన్ త్రోలో రాష్ట్ర స్థాయిలో సత్తా

విశాలాంధ్ర-జి.మాడుగుల : జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కళ్యాణి పాల్నాడు జిల్లా వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో రెండో స్థానాన్ని సాధించిన జి.టిడబ్ల్యుఎస్ నూర్మత్తి (గర్ల్స్) పాఠశాల 8వ తరగతి విద్యార్థిని కిముదు కళ్యాణి. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంది. ఈ నెలాఖరులో జరగనున్న నేషనల్ అథ్లెటిక్స్ మీట్లో పాల్గొనడానికి కళ్యాణికి అవకాశం రావడంతో పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది.విద్యార్థినిని అభినందిస్తూ ప్రాజెక్ట్ డైరెక్టర్ గిడ్డి మురళి, హెడ్‌మాస్టర్ చి.శివలింగం నాయుడు, బోధన సిబ్బంది ఆమె మరింత ఉన్నత స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు కళ్యాణి ప్రతిభపై సంతోషం వ్యక్తం చేస్తూ ఆమె విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

కొర్రు సన్యాసిరావు సేవలు వెలకట్టలేనివి

సిపిఐ మండల పార్టీ కార్యదర్శి 'ఉల్లి సూరిబాబు'

విశాలాంధ్ర-కొయ్యూరు : భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ఎంపీటీసీ కొర్రు సన్యాసిరావు ఈ ప్రాంత ప్రజానీకానికి పార్టీకి చేసిన సేవలు వెల కట్టలేనివని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు అన్నారు. మంగళవారం మండలంలో చింతలపూడిలో కొర్ర సన్యాసిరావు 13వ వర్ధంతి కుటుంబ సభ్యులు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ సన్యాసిరావు గిరిజన ప్రాంత ప్రజల కోసం అనేక భూ పోరాటాలు ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ మేక సూరిబాబు అనుచరుడిగా ఉంటూ అనేక పోరాటాలు పాల్గొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరవాడ దేముడు. మాట్లాడుతూ గొడ్డేటి దేవుడు రెండు దఫాలు ఎమ్మెల్యేగా గెలుపొందుట లోను దేవుడమ్మ రామరాజ్యం ఎంపీపీలుగా గెలుపొందడంలోని ఈయన పాత్ర ఎనలేనిది అన్నారు ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు మాదల సత్తిబాబు. ధన్యం రాజు కనకరాజు. మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు. సిగ్గే సన్యాసిరావు గ్రామ పెద్దలు సిగ్గే అప్పారావు తదితరులతోపాటు కుటుంబ సభ్యులు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరి



విశాలాంధ్ర-జి.మాడుగుల : బాల్యవివాహాలపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని పాడేరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ హేమలత తెలిపారు. స్వస్తి నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె బందవీధి, గాంధీనగర్ పాఠశాలలో సందర్శించారు. ఈ సంద్భంగా విద్యార్థినిలతో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు నేరమని ఆరోగ్యాలు క్షీణించి మరణాలు సంభవించే ప్రమాదాలు నెలకొంటుందని వివరించారు. అలాగే పాఠశాల దశనుంచే మంచి అలవాట్లు అలవార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ పీటీకే పరియల్, ఏటీడబ్ల్యూఓ వి.నాగశిరిషా హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు డివిజన్ పరిధి నవోదయ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని అబ్దుల్ కలాం స్కూల్‌లో ది. 30-11-25 ఆదివారం ఉదయం 9 గం:లకు చింతూరు డివిజన్ పరిధిలో నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించబడును. డిసెంబర్ 13న జరిగే నవోదయ ప్రవేశ పరీక్ష వ్రాయు విద్యార్థులకు పరీక్ష విధానం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ యం.డి. సాదత్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష వ్రాయడానికి ఆసక్తి కలవారు 29-11-2015 శనివారం ఉదయం 10 గం:లలోపు తమ పేర్లను అబ్దుల్ కలాం స్కూల్, వి.ఆర్.పురం నందు నేరుగా, ఫోన్ ద్వారా (7095313079) నమోదు చేసుకోవాలని సకాలంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పరీక్ష నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు.

సత్యసాయి కార్మికుల సమ్మెతో వెలవెలబోతున్న వాటర్ ట్యాంక్‌లు

విశాలాంధ్ర-దేవీపట్నం : సత్యసాయి కార్మికుల సమ్మెతో తాగునీటికి అల్లాడు పోతున్న జనం ముంపు నుంచి పునరావాసానికి వచ్చాక త్రాగునీరు కూడా కొనుక్కో వలసిన పరిస్థితి. ఒకటి గాదు రెండు గాదు ఇరవై ఐదు రోజులుగా ఇదే పరిస్థితి. పోలవరం పుణ్యమా అంటూ స్వచ్ఛమైన గోదావరి వాటర్ ను వదులు కొని డబ్బులుతో త్రాగునీరును కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడింది. మినరల్ వాటర్‌కు ఆశ్రయించి డబ్బులుతో జబ్బుల్ని నేరుగా కొనుక్కోవాల్సిన పరిస్థితి మండలంలోని ఇందుకూరు పేట గ్రామంలో రామాలయం వద్ద ఆర్వో ప్లాంట్ వినియోగంలో లేక ఎంపీ నిధులతో చేపట్టిన ఆర్వో ప్లాంట్ అనతికాలం లోనే వినియోగంలో లేక నిధులు నీళ్ళల్లో పోసిన పన్నీరులా అయింది. మండలంలో లక్ష్మీపురం గుంపేనా పల్లి గ్రామాల్లో చేతి పంపులు మోరాయించడంతో తాగునీటికి అక్కడ ప్రజలు నీళ్లు దొరక్క పట్టించుకోని ప్రభుత్వ పెద్దలుకు చెప్పుకోలేక అవస్థలతో శతమతం అవుతున్నారు. సత్యసాయి సిబ్బంది జీతాలు ఎప్పుడు ఇస్తారో నీళు ఎప్పుడు తాగుతామో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటార్ పంపులపై మండలం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. తాగునీళ్లకు కిలోమీటర్లు కొద్దీ దూరం వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి. ఈ కష్టాలు ఎప్పటికి తీరుతాయో అని జనం ఎదురు చూస్తున్నారు.

నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ఏఎంసి డైరెక్టర్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ

విశాలాంధ్ర-కొమరాడ : కొమరాడ మండలం, తొడుము పంచాయితీ పాత తొడుము గ్రామ నివాస్ అయిన తంగేళ్ల లక్ష్మి నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మాణం కోసం కురుపాం ఏఎంసి డైరెక్టర్ నీరస శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం ఆమె కుటుంబానికి ఒక లక్ష రూపాయలు మంగళవారం ఆమెకు అందజేశారు. సహాయ సహకారాలు అందించిన దాతలకు తుడుము గ్రామ ప్రజల తరపున మరియు నా తరుపున ధన్యవాదములు, నిరుపేదలు ఎవరైనా ఉంటే మా దృష్టికి వస్తే సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటామని తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్ ఎగిరెడ్డి సింహాచలనాయుడు కొమరాడ మండల బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి సురేష్ గరుగుబిల్లి బిజెపి అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ నాయుడు, జిఎం వలస గ్రామ నివాసి లచ్చిరెడ్డి రమేష్‌నాయుడు తొడుము గ్రామ నాయకులు జి.త్రినాధనాయుడు, వంగపండు లక్ష్మీనాయుడు, వై.మోహన్‌రావు, ఎస్.రమేషు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సూర్యపీఠంలో భారీ అన్న సమారాధన ఇరుముడి కార్యక్రమాలు

విశాలాంధ్ర-బెలగాం : శ్రీ సూర్య పీఠం సన్నిధానంలో మండల దీక్ష పూర్తి చేసుకున్న శ్రీ అయ్యప్ప స్వామి దీక్షాపరులైన భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 2000 మందికి శ్రీసూర్యపీఠం ముందు భాగాన గల సయోధ్య మైదానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం బాల భాస్కర ఋషి వాటికలో పూజా దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో నాగేశ్వర స్వామి గురు స్వామి, శ్రీనివాస గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. వై.సంతోష్‌స్వామి, రాగోలు శ్రీనివాస స్వామి దీక్ష వనరులు సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాములందరూ సమిష్టిగా నిర్వహించారు. అనంతరం శబరిమలేశుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

అడ్డతీగలలో తెలుగుదేశం మండల కమిటీల జాబితా సిద్ధం

విశాలాంధ్ర-అడ్డతీగల : అడ్డతీగల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల కమిటీల జాబితా మంగళవారం సిద్ధం చేయబడింది. మండల పార్టీ అధ్యక్షుడు జర్త. వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూనిట్ ఇన్చార్జీలు, భూత్ ఇన్చార్జీలు పాల్గొన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి మరియు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని అనుబంధ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి వెల్లడించారు. కమిటీ సభ్యుల జాబితా ఎమ్మెల్యే శిరీష దేవిగారికి సమర్పించిన అనంతరం అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నం సత్యనారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వంక సతీష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వద్దె రాంబాబు, సీనియర్ నాయకులు జుజ్జువరపు శ్రీనివాస్ చౌదరి, జాగ్రగడ్డ మాణిక్యాలరావు, గొర్లె సాగర్, బచ్చల రాధాకృష్ణ, కామన కృష్ణమూర్తి, కింతాడా నాని, బెలం సత్యనారాయణ, అట్ట శ్రీను, జర్త కామరాజు, గుంజిగడ్డ ఏసు, నిశాంత్, కట్టరు రాఘవ, తామర బాబ్జి, తమదాల ప్రకాష్ రెడ్డి, చెక్క అబ్బులు, సత్తి సత్తిరెడ్డి, సలాది శీను, బటాని వరలక్ష్మి, ఎర్రం శెట్టి రత్నకుమారి, బిత్తర భూలక్ష్మి, చింతోజి బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇప్పించండి

విశాలాంధ్ర-దేవీపట్నం : వ్యవసాయ సీజన్ లో తమకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందజేయాలని కోరుతూ పాముగండి మాజీ సర్పంచ్, రంపచోడవరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కోసు లచ్చన్న దొర, మరో మాజీ సర్పంచ్ ములుగు శ్రీనివాస రెడ్డి, గ్రామ కమిటీ సెక్రటరీ కోండ్ల సురేష్ రెడ్డి సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ఐటిడిఏ పి ఓ కోరారు. హార్టికల్చర్‌లో ట్రాక్టర్ ఆయిల్ ఇంజన్లు పవర్ హెడ్‌లు ఇంజన్ గొట్టాలు భరకాలు తదితర పనిముట్లు అందజేయాలని కోరారు. గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా అయితే 50 శాతం సబ్సిడీ పై అందుతున్నాయని అదే వెలుగు ద్వారా అయితే 90శాతం సబ్సిడీకి అందిస్తున్నారని అది గిరిజనులకు ఆర్థిక భారమౌతుందని వివరించారు. వ్యవసాయ సీజన్ కాబట్టి తమకు సకాలంలో పనిముట్లు అందిస్తే ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని గిరిజనులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులపై ఆంక్షలు ఉపసంహరించాలి

విశాలాంధ్ర-కూనవరం : గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఉపాధ్యాయులపై విధించిన ఆంక్షలు ఉపసంహరించాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయులను నైట్ వాచ్మెన్ గా చిత్రీకరిస్తూ రాత్రి 12 గంటల వరకు పాఠశాలలో బస చేయాలని, ఉదయం 6 గంటలకి ఫోటో తీసి అప్లోడ్ చేయాలని, విద్యార్థుల అనారోగ్యానికి పూర్తి బాధ్యత ఉపాధ్యాయులే వహించాలని పలు రకాల ఆంక్షలను యుటిఎఫ్ ఖండించింది. మంగళవారం టేకులబోర్ లో జరిగిన అత్యవసర సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోడే నాగేశ్వరరావు మాట్లాడారు. గిరిజన శాఖ డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలు సబబుగా లేవని వెంటనే వాటిని ఉపసం హరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాయం కన్నారావు దుర్గ శ్రీనివాస్ చందు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలలో ఆకట్టుకున్న మోడల్ యూత్ గ్రామసభ

విశాలాంధ్ర-జి.మాడుగుల : కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ మరియు కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖల ఆదేశాల ప్రకారం విద్యార్థులు, ప్రజల్లో గ్రామసభల యొక్క విధులు, వాటి యొక్క పనితీరుపై అవగాహన కల్పించి, గ్రామసభలపై విద్యార్థులు మరియు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలానే సదుద్దేశంతో నెస్ట్ ఆధ్వర్యంలో ఈ.ఎమ్.ఆర్ ఏకలవ్య జి.మాడుగుల పాఠశాలలో మోడల్ యూత్ గ్రామసభను విద్యార్థులు చక్కని పాత్రాభినయంతో ప్రదర్శించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.పారయ్య, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ శివ్ సింగ్ చౌహన్ సోషల్ టీచర్లు జి.అచ్యుత్ రావు, రాహుల్ కుమార్ మౌర్య తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎల్వీ ప్రసాద్, నైస్ ఫౌండేషన్, సిఫా ఆధ్వర్యంలో నేత్ర సంబంధ రోగులకు వైద్య పరీక్షలు

ఉచిత కంటి వైద్య శిబిరాలన్న కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ ఉన్నత పాఠశాల(2)లో మంగళవారం నైస్ ఫౌండేషన్, షిఫా సహకారంతో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి బాలయ్య ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొర్ర అర్జున్ తో కలిసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కూడా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అదే క్రమంలో బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులే గాక, బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురు గిరిజనులు, పాత్రికేయులు, ఇతరులు సుమారు వంద మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో పదిమందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. వారిని ఎల్వి ప్రసాద్ కంటి వైద్యాలయానికి బుధవారం తీసుకు వెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అధికారి బి.జగన్నాథరావు, అకౌంటెంట్ రాజు, జూనియర్ ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, సెఫా ఆర్గనైజేషన్ అధికారులు, ఎన్ఎండబ్ల్యు ఫీల్డ్ సూపర్ వైజర్స్, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులు హాజరయ్యారు. కార్యక్రమ విజయ వంతానికి సహకరించిన ఆశ్రమ వసతి గృహ ఉన్నత పాఠశాల (2) ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులకు, సహకరించిన ఎల్వి ప్రసాద్ వైద్యులు, వైద్య సిబ్బందికి నైస్ ఫౌండేషన్, సెఫా బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

జిల్లా దేవాదాయశాఖ రాజారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : భజన మండపాల నిర్మాణానికి ఆసక్తి గల గ్రామాల ప్రజలు దేవాదాయ శాఖకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నిర్మాణ పనుల కోసం టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ నిధులు మంజూరు చేస్తుందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి రాజారావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రధానంగా భజన మండపానికి ఏ గ్రామస్తులు దరఖాస్తు చేసుకుంటున్నారు ఆ గ్రామంలో గాని కాలనీలో గాని ఎటువంటి ఆలయాలు ఉండకూడదని అలాగే మంజూరైన నిధులు మూడు విడతల ద్వారా వస్తాయని పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేపడతామని, ఇందుకోసం భూమి ఉండాలన్నారు. అలాగే నిర్మాణ నమూనాను కూడా దేవాదాయ శాఖ అధికారుల సూచన ప్రకారం జరగాలని అన్నారు. భజన మండపాల నిర్మాణాలు మూడు విధాలుగా వర్గీకరించారని, ఇందులో ఏ రకం నిర్మాణానికి 10 లక్షలు అంచనా విలువ కాగా ,నిర్మించేందుకు ఐదు సెంట్లు స్థలం అవసరమని ,అలాగే బి రకం 15 లక్షల రూపాయలు కేటాయించగా నిర్మించేందుకు గాను 10 సెంట్లు స్థలం తప్పనిసరిగా ఉండాలని, అలాగే కేటగిరి సి కింద భజన మండపం నిర్మాణానికి 20 సెంట్లు స్థలం తప్పనిసరిగా ఉండాలని, దీని నిర్మాణం కోసం టీటీడీ శ్రీవాణి ట్రస్టు 20 లక్షల రూపాయలను కేటాయిస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను పరిశీలించి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమే : వెలుగు ఏపిఎం సురేష్‌బాబు

విశాలాంధ్ర-కొమరాడ : ప్రస్తుతం ఇప్పుడున్న కాలంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని, ఆ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా విస్తృత గ్రామాల్లో పంచాయతీల్లో ప్రచారం చేపట్టాలని ఆహ్వాన కార్యక్రమం నిర్వహించాలని జెండర్ సమానత్వం కొరకు జాతీయ ప్రచారంలో భాగంగా తెలుగు ఏపీఎం పి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం కొమరాడ అంతర్జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు ఏపిఎం పి సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనన్న భావన కల్పించడం కోసం, అమలుచేస్తున్నామని తెలియజేసేందుకు ర్యాలీని చేపట్టినట్లు చెప్పారు. దీని కోసం మనందరం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన అన్నారు. ఆడ, మగ సమానత్వం పట్ల పాఠశాల, కళాశాల స్థాయిలోనే అవగాహన రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరికి తెలిసేలా ప్రతీ గ్రామంలో, వీధిలోను ప్రజలకు అర్థమయ్యేలా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఎక్కడా వివక్ష కనిపించినా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు సామాజిక బాధ్యత వహించాలని పేర్కొన్నారు. అధికారులు కూడా వివక్ష ఉన్నచోట వారికి అవగాహన కల్పించి చైతన్యపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొమరాడ సొసైటీ అధ్యక్షులు గులిపిలి సుదర్శన్‌రావు ఎం.వెంకట్‌నాయుడు ఏపీవో భాను అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు స్కూలు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విడబ్ల్యుఎస్ కమిటీ సభ్యుల బ్యాంకా ఖాతా ప్రారంభం

విశాలాంధ్ర-జీకే వీధి : గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ వర్క్‌లో భాగంగా దేవరపల్లి పంచాయతీ సాగులు, లకవరపు పేట పంచాయితీ కే కొడిసింగ్, దామనాపల్లి పంచాయతీ అన్నవరం రెవెన్యూ గ్రామలలో పంచాయతీ సర్పంచ్ ఎస్ బుజ్జిబాబు, కె రామకృష్ణ, కె వీరేంద్ర ప్రసాద్, సెక్రెటరీ శెట్టి స్వామినాయుడు, శ్రీను, వెంకట శివలక్ష్మి, గిరిజన వికాస్ స్టాఫ్ సిఎంటి కె రమ్య, జిపి లెవెల్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కె మహేశ్వరి, కె అఖిల్, ఎస్ రామమూర్తి, సమక్షంలో విడబ్ల్యుసి బ్యాంక్ ఖాతా ప్రారంభించడం జరిగిందిని విడబ్ల్యుఎస్ కమిటీ సభ్యులు అంగీకరించడం జరిగిందిని గిరిజన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

కాలు జారి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయతీ కాకులగడ్డ గ్రామంలో కొర్ర తిరునాద్ అనే వ్యక్తి కాఫీ తోట నుండి వస్తుండగా కాలు జారి పడి పోయాడు. దీంతో తలకు వెనుక గట్టిగా దెబ్బ తగిలి గాయ మైంది, దీంతో సప్పర్లలో ఆసుపత్రికి తరలించ దానికి ఆశ వర్కర్ జంత్రంగీ లక్ష్మి జంత్రంగి చిట్టిబాబు రోడ్డు బాగోలేక అంబులెన్స్ రావడానికి కూడా కష్టమైంది. దీంతో బైక్‌లో తరలించడానికి చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా రోడ్డు పునరుద్ధరించాలని కోరుతున్నారు.

వాడవాడలా 'రైతన్న మీకోసం' కార్యక్రమం

విశాలాంధ్ర-జి.మాడుగుల : కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు జిమాడుగుల మండలం ఉరుము గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి.చిట్టిబాబు , ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉరుము గ్రామంలో ఉన్నటువంటి అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం యొక్క వివరాలు తెలిపి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి చేయబోయేటటువంటి రైతులు యొక్క లబ్ధి గుర్చి ఈ సందర్భంగా గ్రామంలో వారు వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందని రైతులకు మళ్లీ ఏ కారణం చేత రాలేదు దాన్ని నివృత్తి చేయడానికి స్థానిక సచివాలయంలోనే అధికారులును కలవాలని తెలియజేశారు.. రైతులకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో .మండల పిఏసిఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం ,ఏఎంసీ డైరెక్టర్ సమిరెడ్డి నాగబ్బాయి ,సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య, పాటీ,భీమ్ బాబు, పలాసి.రామన్న దొర, నీలకంతం, కొతారి. కొండబాబు, యువ నాయకులు, బోయినీ.బాబురావు, నితిన్, జనసేననాయకులు.సెగ్గే, రామారావు, మాదుల. బాలకృష్ణ, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

జీకే వీధి : మండలంలోని దేవరపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో జీకే వీధి టిడిపి మండల ఉపాధ్యక్షులు పాడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతన్న మీకోసం శాశ్వతమైన హార్దిక మార్పు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి పంచాయతీ సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు, ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, జీకే వీధి మండలం టిడిపి ఉపాధ్యక్షులు పాడి శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు లకే రామారావు, కార్యదర్శి తూబెరి కుమారి టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పాంగి రాజారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం, దామనపల్లి పంచాయతీ పరిధిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు ఉషా రాణి ఆధ్వర్యంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని

మంగళవారం బోర్రమామిడి, దొడ్డికొండ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రైతులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు పాల్గొని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహిస్తున్నదీ, దాని లక్ష్యాలు, ఉద్దేశాలను రైతులకు వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు. లాభసాటి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేమ్మెల చిలకమ్మా గ్రామ పెద్దలు గెమ్మెల సుబ్బారావు, వసుపరి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా - మీ కోసం కార్యక్రమం రైతులకు వరమని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రొబ్బా హశ్వంత్ అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల, కొమ్మంగి, కొత్తపాలెం, తాజంగి, పంచాయితీలలో మంగళవారం ఐటిడిపి అధ్యక్షుడు వరి కోటి మహేంద్ర ఆధ్వర్యంలో రైతన్నా- మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవనాయుడుతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతన్నా మీకోసం కార్యక్రమం రైతులకు వరమన్నారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణంతో పాటు, రైతులకు అవసరమైన వ్యవసాయ

యంత్ర పరికరాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రాయితీపై అందించి రైతులను రారాజులుగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. మీ సదవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిడి రాజుబాబు, వీఆర్వో నాగమ్మ, రాణి, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

జిమాడుగుల : కోరపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న

'మీకోసం'క కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమం యొక్క అసలు ఉద్దేశాన్ని వివరించారు. పంచసూత్రాలను చదివి వినిపిస్తూ ప్రకృతి వ్యవసాయం అనుసరణ రైతులకు ఎంత మేలు చేస్తుందో వివరించారు. రైతులు పర్యావరణానుకూల పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే రాబోయే రబీ కాలానికి రైతులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రబీ సీజన్లో ప్రతి రైతు కనీసం ఒక పంట వేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. మినుములు విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. పంటల పై నూతన సాంకేతిక మార్గదర్శకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొరపల్లి ప్రజా ప్రతినిధులు బాలన్న శ్రీను .మరియు కూటమి సభ్యులు మరియు రైతులతో పాటు వ్యవసాయ సహాయకుడు, వెటర్నరీ సహాయకుడు, హాజరై రైతుల సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు అందించారు.

గంగవరం : మంగళవారం గంగవరం మండల కేంద్రం మధ్య వీధిలో, రామాలయం వీధిలో అలాగే ఎండపల్లి పంచాయతీ టేకుల గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి అధ్యక్షతన రైతన్నా.... మీకోసం లికార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలు రైతును రాజు చేసే విధంగా ఐదు విధానాలు కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలపడం జరిగింది. గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట రెడ్డి మాట్లాడుతూ రైతన్నలందరికీ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ వంటి పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వ్యవసాయ రంగాన్ని ఆర్థిక పరంగా ముందుకు తీసుకొని రావాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగవరంలో మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, టిడిపి బూత్ కన్వీనర్ సారపు సత్యవేణి, వీఆర్వో సారపు వెంకన్న దొర, వెటర్నరీ నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సందీప్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎండపల్లి టేకుల గ్రామంలో గ్రామ కమిటీ రేవుల అబ్బాయి రెడ్డి, వీఆర్వో కుంజం వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ కళ్యాణ్ నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి, వెటర్నరీ అసిస్టెంట్ సూర్యకుమారి, లైన్మెన్ నాగన్న దొర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నెరం సీతయ్య వారి సిబ్బంది, రైతు సోదరులు,సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : మండలం శరభవరం గ్రామపంచాయతీలో గల వనకరాయి గ్రామంలో సర్పంచ్ లోత రాజ్యలక్ష్మి అధ్యక్షతన రైతన్న నీకోసం కార్యక్రమంలో భాగంగా బాబూరావునాయుడు రైతన్న నీకోసం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేను రైతు బిడ్డనే అని తెలియజేస్తూ మీతో నేను కలిసి నడవడానికి,మీకు అండగా ఉంటానని ప్రకృతి వ్యవసాయ రంగంలో మనకున్న సహజ

వనరులతో వ్యవసాయ, ఉద్యాన,పశుసంవర్థక రంగాల అన్నింటితో ఆర్థికంగా ఎదగాలని పాడి పంటలు రైతు యొక్క నినాదం కావాలని,నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు ఆధునిక పనిముట్లతో వ్యవసాయం ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా పాడి రైతులకు అండగా సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా ఎదుగుదలకు ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఏపీసీఎస్ఎఫ్ డిపిఎమ్ భాస్కర రావు మాట్లాడుతూ పల్లెల్లో ఉండే ఆదాయం పల్లెలోనే ఉండాలి, పట్టణ ప్రాంత ఆదాయం పల్లెలకు రావాలని, ఇది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వలనే సాధ్యమవుతుందని రైతులను,ఎస్ హెచ్ జి సభ్యులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణ రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో కషాయాలు, సహజ ఎరువులైన ఘన,ద్రవ జీవామృతాలు వాడి రైతులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని తద్వారా మెరుగైన ఆదాయం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసీఆర్పీ మంగా రత్నం, సీఆర్పీలు రామస్వామి, నాగరాజు, రాము రైతులకు సంఘ సభ్యులకు ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ తయారుచేసి చూపించడం జరిగింది,ఈ కార్యక్రమంలో విఎఏ సంధ్య,విఆర్వో మురళి, హౌసింగ్ అధికారులు,సచివాలయ సిబ్బంది, ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది.

డిగ్రీ కళాశాల ఆవరణలో మార్చురీ తొలగింపు

విశాలాంధ్ర-చింతూరు:మండలంలోని ఎర్రంపేట గ్రామ చివరన నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ముందు నిర్మించబడిన మార్చురీ శవపంచనామా రూమ్ ఉండడం తో విద్యార్థులు భయపడుతున్నారని ఆ రూమ్ ను తొలగించాలని అధికారులు స్థానిక జె. కె. సి. ట్రస్ట్ చైర్మన్,చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మొహ్మద్ జమాల్ ఖాన్ ను కోరగా అయన సాను కూలంగా స్పందించారు. మంగళవారం నేరుగా అధికారులను కలిసి శవ పంచానా మ గదిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటి రెడ్డి ని కలిసి పంచానామా గది నిర్మించేందుకు ఆసుపత్రి ఆవరణలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న శవ పంచనామా గది ని తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్నమణిక్యం. సల్మాన్ రాజు, పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా రీసర్వే పూర్తికావాలి

కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర పార్వతీపురం:-జిల్లా లోని రెవిన్యూ అధికారులు కోరిన గడువు మేరకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఈలోగా రీసర్వే పనులు పూర్తిచేసి కచ్చితంగా ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రగతిని సాదించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, రహదారులు ఆక్రమణదారులపై విదానపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతతో కలిసి రెవిన్యూ అంశాలపై రెవిన్యూ, సర్వే అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో తహశీల్దారులు మేజిస్ట్రేట్లన్న సంగతిని గుర్తెరగాలని, అందుకు తగిన విధంగాతహశీల్దార్లచాంబర్లు,కార్యాలయాలు ఉండాలని అన్నారు. ఇకపై మేజిస్ట్రేట్ల చాంబర్లకు మంచి రంగులు వేసి అందంగా తీర్చి దిద్దాలని, అవసరమైన ఫర్నిచరును కూడా సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఇందుకు అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకోవాలని, ప్రతిపాదనలు పంపితే తాము కూడా నిధులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ తహశీల్దారు కార్యాలయం ఇకపై దుమ్ము లేకుండా పరిశుభ్రంగా, అందంగా ఉండాలని, ఎక్కడైనా చెత్త కనిపిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ప్రతీ కార్యాలయంలోమరుగుదొడ్లుపనిచేయాలని, వాటికి నీటి సౌకర్యం కల్పించడమే కాకుండాట్యాంకులనుసమయానుకూలంగా శుభ్రపరస్తూఉండాలనిఆదేశించారు.కార్యాల య ప్రాంగణాలు పూలమొక్కలతో అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ కార్యాలయానికి కనీస మౌలిక వసతులు ఉండాలని, పాత ఫైళ్లను డిస్పోజల్ చేయించాలని పేర్కొన్నారు. సబ్ కలెక్టర్లు మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ నెలా మూడవ శనివారం స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తూ ప్రతి రోజూ పరిశు భ్రతను పాటించాలని సూచించారు. మండలాల్లో తహశీల్దారులు చేసే మంచి పనులతో సమర్థవంతమైన అధికారులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే తన భావన అని, ఆ దిశగా అధికారులు నడుచుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, మండల స్థాయిలో కూడా మంచి సేవలు అందించి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. కుల ధృవీకరణ పత్రాల జారీలో నిర్లిప్తత పనికిరాదని, వీలైనంత త్వరగా వాటిని మంజూరుచేసేలా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ముందుగా స్థల సేకరణ చేయాల్సి ఉందని, అందుకు తగిన విధంగా స్థలాలను గుర్తించాలని పేర్కొన్నారు. డిసెంబర్ 15 నాటికి ఇళ్లకు సంబంధించిన ఫ్రీ వెరిఫికేషన్ పూర్తిచేసి, జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సకాలంలో నీటిపన్నులను వసూలు చేయాలని, రెవిన్యూ అంశాలను తక్షణమే పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సెట్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు పి.దర్మచంద్రారెడ్డి, యస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి వై.లక్ష్మణరావు, తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర పార్వతిపురం/ పార్వతీపురం టౌన్ : దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారునుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారులి. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగళాఖాతంలో నెలకొన్న అనుకూల పరిస్థితులు కారణంగా తుఫాన్ ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పేరిగే అవకశాం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అలెర్టె చేయాలని నిర్ధేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తులు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి ఉచితంగా టార్పలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున సరఫరా చేస్తున్నామని అన్నారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంతో పాటు ఉత్తర కొస్తా అంతటా ఈ ప్రభావం ఉంటుందని ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు గమనించి రైతులు సమాచారం అందివ్వాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలని సూచించారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వేట్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాని సూచించడం జరిగిందని అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

గిరిజన మహిళల కు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వై.రామవరం:మండలం లోని కె.ఎర్రగొండ పంచాయితీ రేగడిపాలెం లో మంగళవారం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (రాజమండ్రి)ఆద్వర్యం లో ఉప ప్రణాళిక సదస్సు నిర్వహించారు.ప్రధాన శాస్త్ర వేత్త డా.సుమన్ కళ్యాణి మాట్లాడుతూ గిరిజన మహిళలు సమతుల్యత తో కూడిన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చని సూచించారు.అనంతరం రూ.1500 విలువ చేసే 50 పోషకాహార కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఎంపీడీవో బాపన్న దొర,ఆస్పిరేషన్ బ్లాక్ అధికారి లవన్ రెడ్డి ల దిశా నిర్దేశం లో జరిగిన ఈ కార్యక్రమం లో డా.పూర్ణ బిందు,డా.హేమ, డా.కృష్ణకుమారి,పంచాయితీ కార్యదర్శి సంతోష్, సచివాలయ, ఆశా, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

దాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

మండల వ్యవసాయాధికారిణి ఆర్. విజయభారతి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస:మండలంలో రైతులు పండించే దాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయాధికారిణి ఆర్. విజయభారతి అన్నారు.మంగళవారం చిన మేరంగి గ్రామం లో గల కో -ఆపరేటివ్ సొసైటీలో సొసైటీ అధ్యక్షులు రెడ్డి బలరామస్వామి నాయుడు తో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కాగా మండలంలో 22 చోట్ల దాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, .ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తామని అయితే రైతులు మాత్రం దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె అన్నారు. .మీ ధాన్యం యొక్క సొమ్ము సకాలంలో మీ అకౌంట్లలో పడే విదంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒట్టిగడ్డ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మూడడ్ల సత్యము నాయుడు వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్, మండల మాజీ వైస్ ఎంపీపీ మజ్జి చంద్రమౌళి పి ఏ సి ఎస్ సీఈఓ పోలిరాజు పిఏసిఎస్ కమిటీ మెంబర్లు రైతులు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. రోగులుకు మలేరియా, డెంగ్యూ, టిబి, రక్తహీనత పరీక్షలు జరుగుతున్నవి లేనిది అడిగి తెలుసుకున్నారు.మందుల స్టాక్ ,పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. మలేరియా కేసులు గూర్చి అడగగా లేవని వైద్య సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు పి ఉషారాణి,సూపరింటెండెంట్ మురళి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవం

విశాలాంధ్ర-బెలగాం : పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్నటువంటి పార్వతీ దేవి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం ఈనెల 26వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు జరుగునని, ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు బంకపల్లి కృష్ణమూర్తి శర్మ తెలిపారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు.

రైతు సంక్షేయమే ధ్యేయం

టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

విశాలాంధ్ర-ఎటపాక::రైతు సంక్షేయమేప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎటపాక మండలం కృష్ణవరం లోనీ రైతన్న మీకోసం కార్యక్రమాన్నీ ఎమ్మెల్యే శిరీష దేవి ఆదేశాల మేరకు టీడీపి మండల అధ్యక్షులు బొల్ల పుల్లయ్య ప్రారంభించారు. రైతుల వద్దకు వెళ్ళి ఇళ్లను సందర్శించి వారికి అన్నదాత సుఖీభవ పైవివరించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుం దన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంతో గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా సాయం అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమము వ్యవసాయ అధికారి దుర్గా ప్రసాద్ , సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

మలేరియా మహమ్మారి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారిని తులసి

విశాలాంధ్ర - చింతపల్లి :- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారిని కే. తులసి అన్నారు. కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. లేబరేటరీని, మందుల నిల్వలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మలేరియా పాజిటివ్ కేసులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రికార్డుల నిర్వహణపై మలేరియా సబ్ యూనిట్ అధికారులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోడుగురాయి,చిన్నకొత్తూరు గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం గెమ్మెలి పంచాయితీ గోడుగురాయి, చిన్నకొత్తూరు గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యంలో జి.మాడుగుల మండల కేంద్రం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ మాట్లాడుతూగొడుగు రాయి గ్రామంలో గత ప్రభుత్వం హయంలో 2023. సంవత్సరంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరాశన కార్యక్రమాలు చేయడం వలన 49 లక్షలతో గ్రావెల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది దీనికి కాంట్రాక్ట్ అశోక్ రెడ్డి కొంత పనచేసి డబ్బులు డ్రా చేసుకొని పని పూర్తి చేయకుండా వదిలేసారు. ఇప్పుడు మళ్లీ బిటి రోడ్డు మంజూ చేసి పనులు ఇంకా ప్రారంభించడం లేదు కావున ఆ కాంట్రాక్ట్ అశోక్ రెడ్డి పై చర్యలు తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని అలాగే ఈ గ్రామంలో గత వంద సంవత్సరాల నుంచి నివసిస్తున్న ఇప్పటికీ ఫారెస్ట్ గ్రామం గానే ఉంది కావున రెవెన్యూ గ్రామంగా మార్చాలని అలాగే సాగు చేస్తున్న పోడు భూమికి పట్టాలు ఇవ్వాలని అలాగే చిన్న కొత్తూరు గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించమని పాడేరు గ్రీవెన్స్ కు వినతి పత్రం ఇవ్వగా మీ ఊరిలో రోడ్డు పూర్తి అయిందని చెప్పడం జరిగింది నిజానికి చిన్న కొత్తూరు గ్రామంలో ఎటువంటి రోడ్డు పనులు ప్రారంభించలేదు వేరే ఊరు ఫోటోలు చూపించే ఇదే మీ ఊరు రోడ్డు పూర్తయిపోయిందని చెప్పుతున్నారు వీటికి సంబంధించి సంబంధిత అధికారులు చిన్న కొత్తూరు గ్రామంలో వచ్చి పనులు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ప్రారంభించలేదు. కావున ఇప్పటికైనా మా గ్రామంలో గుడుగురాయి. చిన్న కొత్తూరు గ్రామం రోడ్డు వేసి గొడుగు రాయి గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మార్చి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. అలాగే రోడ్డు పని పూర్తి చేయకుండా బిల్లు మార్చుకొని వదిలేసిన కాంట్రాక్ట్ అశోక్ రెడ్డి పై చర్యలు తీసుకోకపోతే డిసెంబర్ 5వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని ఆదివాసి గిరిజన సంఘంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వంజారి పిన్నంమనాయుడు వార్డు మెంబర్ వంజరి నారాయణమ్మ గ్రామస్తులు వంజారి కృష్ణ మండలం సుభద్రమ్మ కొరబు బొంజు నాయుడు కొర్రా పార్వతమ్మ కొర్రా నారాయణ దొంగబంటి సరస్వతి కోరాబు రామ్ నాయుడు సలుగు నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు చీరలు పంచెలుపంపిణీ చేసిన సాన్ చారిటీ

కల్మషం లేని అమాయక గిరిజనుల ముఖాల్లో సంతోషాన్ని చూడడం సంతృప్తి

కరం సాన్ చారిటీ ఫౌండర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర-చింతపల్లి :సాన్ చారిటీ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనులకు చీరలు, పంచె లు పంపిణీ చేయడం జరిగిందని సాన్ చారిటీ ఫౌండర్, పర్యాటకశాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు అన్నారు. ఆంధ్ర కశ్మీర్ గా పేరొందిన లంబసింగి పంచాయతీ పరిధిలో పర్యాటకంగా ఎంతో గుర్తింపు పొందిన చెరువుల వేనం, మేఘాల కొండ సమీపంలో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు విశాఖపట్నానికి చెందిన ఆంధ్ర యూనివర్సిటీ ఎవర్ గ్రీన్ ఇంజనీర్లహకారంతో 120 మంది గిరిజనులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు తో పాటు దాతలైన ఇంజనీర్లు మాట్లాడుతూ నిత్యం శీతల వాతావరణానికి ప్రసిద్ధిగాంచి ఆంధ్ర కశ్మీర్ గా పేరొందిన లంబసింగి ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందు తుందన్నారు. ఇటువంటి చోట నివసించే ప్రజలు మాత్రం కనీస అవసరాలకు నోచుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అటువంటి వారికి అవసరమైన చీరలు, పంచెలు అందించి వారి ముఖాలలో ఆనందం చూడడం తమక ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కల్మషం లేని ఇటువంటి అమాయక గిరిజన ప్రజల కోసం ఖర్చు చేయడంలో ఎంతో తృప్తి ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో దాతలైన 15 మంది ఇంజనీర్లు, స్థానిక మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, చెరువుల వేనం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు పంపిణీ చేసిన రామకృష్ణ మిషన్

మారుమూల గిరిజన ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-అడ్డతీగల :రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో అడ్డతీగల, గంగవరం మండలాల్లోని మారుమూల గిరిజన గ్రామాల్లో రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 400 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు లబ్ది పొందారు.ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞాయానంద జీ మహారాజ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద చెప్పిన "శివజ్ఞానే జీవసేవ" స్ఫూర్తితో మిషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అనే భావనతో ప్రజలకు చేయూత ఇవ్వడం రామకృష్ణ మిషన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.రగ్గుల పంపిణీని రామకృష్ణ మిషన్ డిస్పెన్సరీ ధర్మ వైద్యశాల ఇన్‌చార్జ్ స్వామి లోకమయానంద జీ మహారాజ్ స్వయంగా నిర్వహించారు. అనంతరం ఆయన వెదురునగరం గిరిజన విద్యా వికాస కేంద్రం, అలాగే ధాన్యం పాలెం గిరిజన ప్రాథమిక ఉన్నత ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, కృషి ద్వారా విద్యలో విజయాలను సాధించి, దేశ సేవలో ముందుండాలని సూచించారు. మంచిగా ఉండి మంచి చేయడం ద్వారానే ప్రశాంత జీవితం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన జీవితం గడపాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుప్పులపాలెం, పెద్దమునకనగడ్డ, చిన్నమునకనగడ్డ, పాతధాన్యంపాలెం, జల్లూరు, రావిగూడెం, చాపరాతిపాలెం, పెనికలపాడు, తీయమామిడి, లక్ష్మీపురం మరియు శెట్టిపల్లి గ్రామాల ప్రజలకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ కనుమోను శ్రీనివాస్, ఎల్.ఎస్.జి. భగీరథరాజు, రవికృష్ణ మరియు రామకృష్ణ మిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయపల్లిలో పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో కుమార్

విశాలాంధ్ర - అడ్డతీగల: అడ్డతీగల మండలంలోని రాయపల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఎంపీడీవో కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి)తో మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు సేకరణపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కుమార్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని (వేస్ట్ టు వెల్త్ సెంటర్) కూడా పరిశీలించారు.సదరు షెడ్ గతంలో వర్షాల కారణంగా చెట్టు కొమ్మ పడి దెబ్బతినడంతో, దాని మరమ్మత్తుల కోసం రాయపల్లి గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 1.50 లక్షలతో పనిని ప్రారంభించామని, 15 రోజుల లోపు పూర్తి చేస్తామని సంబంధిత కార్యదర్శి తెలిపారు

విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర-పార్వతీపురం:జిల్లాలోనివిభిన్న ప్రతిభావంతులకు ఈనెల 27వ తేదీ ఉదయం 9గం.ఎలకు స్థానిక ప్రభుత్వ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డాఎకె.శ్రీధరరావు మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విభిన్న ప్రతిభావంతులు వారి యొక్క గుర్తింపు కార్డుతో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్దకు ఉదయం 9 గం.ఎలకు రావాల్సిందిగా కోరారు.అథ్లెటిక్స్, (50మీ.ఎ రన్, షాట్ ఫుట్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, వీల్ చైర్ రన్ ఆర్చరీ, (30మీటర్లకాంపౌండ్)బ్యాడ్మింటన్‌సింగల్స డబల్స్ వర్ లిఫ్టింగ్,పైన పేర్కొన్న పోటీలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు కె. గణేష్ హ్యాండ్ బాల్ కోచ్. ఫోన్ నెంబర్ 9866805716 కు సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు ఏజెన్సీలో ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం

విశాలాంధ్ర- సీతంపేట: ఐటిడిఎ పరిధిలో గల పలు గిరిజన గ్రామాల్లో సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సుజాత శర్మ పర్యటన చేయనున్నారని తెలిపారు. ఈ పర్యటనలో గోరపాడు, మోహన్ కాలనీ గ్రామాల్లో హార్టికల్చర్ కు సంబంధించిన జీడి, పైనాపిల్ (మారిసస్ వెరైటీ) పంటలను పరిశీలించనున్నారు.హ డ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించనున్నారు.జిల్లా అధికారులతో పీవో ఛాంబర్లో అంతర్గత రివ్యూ మీటింగ్ నిర్వహించబడును, మధ్యాహ్నం భామిని మండలంలో మనుమకొండ, బొడ్డగూడ, బత్తిలి పీహెచ్ సీలను పరిశీలించనున్నారు.

రైతన్న మీకోసం వారోత్సవాలు ఉత్సాహంగా ప్రారంభం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-అడ్డతీగల:అడ్డతీగల మండలంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వారోత్సవాల భాగంగా మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.మాకవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి, వ్యవసాయ అధికారి సిహెచ్. శివ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ పంటల మార్పిడి విధానం ద్వారా ఎరువులు, నీరు, విత్తన వినియోగం సమర్థవంతంగా జరిగి, రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా సాగు వ్యయం తగ్గిపోయి, నాణ్యమైన పంటలు పండించవచ్చని ఆమె సూచించారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. అనంతరం చిన్న వడిసకరా, రావిగూడెం, తుంగమడుగు గ్రామాల్లో ఏర్పాటైన కార్యక్రమాల్లో కూడా అధికారులు పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు

రంగశీల లో రైతన్న మీకోసం

విశాలాంధ్ర-హుకుంపేట: మండలంలోని రంగశీల పంచా యతీ బల్లోర్డ గ్రామంలో అగ్రికల్చర్, వెటర్నరీ సిబ్బంది. ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత మీకో సం కార్య క్రమం చేపట్టారు. ఈసంద ర్భంగా ఆ గ్రామంలో గిరి రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై తెలియ పరచి అవగాహన కల్పిం చారు.అనంతరం స్థానిక పి ఏ సి ఎస్ చైర్మన్ తాంగుల మోహన్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీ లతో విత్తనాలు ఇవ్వడంతో పాటు సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాంగుల ముత్యాలమ్మ, ఏగ్రికల్చర్ అసిస్టెంట్ కె కుమారి, వెటర్నరీ అసిస్టెంట్ లైకోన్ , వెల్ఫేర్ అసిస్టెంట్ గోపాల్, ఆశ వర్కర్స్ ,నాయకులు తదితరులు

రైతన్నను రారాజుగా చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : రైతన్నను రారాజుగా చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి సుబ్బారావు అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ పెదపాడు గ్రామంలో మంగళవారం పోతంగి పంచాయితీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈశ్వరి ఆధ్వర్యంలో రైతుఇంటింటికి వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రైతన్నను రారాజుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుపరుస్తున్న సందేశాన్ని ప్రతి ఒక్క రైతు పాటించి ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని చెప్పారు. గిరి రైతులు నూతన సాగు విధానాలను ఆచరించడంతోపాటు రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించడం, నీటి లబ్ధిదారుగా పంట సాగులో నూతన సాగు పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఇదే క్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులకు వివరించి ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే రైతంగ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ భాస్కరరావు, పోతంగి పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమరాజు మండల టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం జిల్లాగా రంపచోడవరం కేంద్రంగా ప్రకటించటం హర్షణీయం

విశాలాంధ్ర -మారేడుమిల్లి:ఆదివాసీ అవసరాలను గమనించి జిల్లాగా ప్రకటించినందుకు ఆదివాసివాల్మీకీ జిల్లానాయకుడుగొర్లె చిన్న నారాయణరావు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆదివాసీల దూరబారాలనుగమనించి షెడ్యూల్ ప్రాంత భూభాగంలో రంపచోడవరం కేంద్రంగా ప్రకటించటం హర్షనియమని నాన్ షెడ్యూల్ ప్రాంతంలో జిల్లా కార్యాలయులు ఉండకుండా షెడ్యూల్ ప్రాంతంలో నే జిల్లా అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టి వందలకిలోమీటర్ల దూరం తగ్గించి ఆదివాసీల ఆశలను నిర్వీర్యం కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలుపుకున్న ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ఆదివాసీ నాయకులు కొనియాడారు అదేవిదంగా రంపచోడవరం నియోజకవర్గనికి శ్రీమతి మిరియాల శిరిషదేవి శాసనసభ్యురాలు గా ఉండడం నియోజకవర్గం అదృష్టం అని జిల్లా కోసం ఆమే కృషి మరువలేనిదని అన్నారు.యావత్తు ఆదివాసీ లందరు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ వాల్మీకి జిల్లా అధ్యక్షులుగొర్లె చిన్న నారాయణరావు ,ఆదివాసీ వాల్మీకి యువత అధ్యక్షులు దూడ ప్రణీత్ పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-బెలగాం : ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో గల జాతీయ సేవా పథకం యూనిట్-1 ప్రత్యేక సేవా శిబిరాన్ని మంగళవారం పార్వతీపురం మండలం కొత్త ఊరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ హిమరిక గంగ ప్రారంభించారు. ఈ సేవా శిబిరం ఈనెల 25వ తేది నుండి డిసెంబర్ 1వ తేది వరకు అనేక సేవా కార్యక్రమాలతో జరుపబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ అనంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి, వార్డు మెంబర్లు, కళాశాల ప్రిన్సిపాల్, స్కూల్, సచివాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ పిఓ, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్వారీ బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమ ఆగదు..!

గ్రామస్తులను రెచ్చగొట్టి దాడి చేయించిన ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...

విశాలాంధ్ర -రంపచోడవరం : నర్సాపురంలో గల నల్లరాయి క్వారీల వలన నష్టపోతున్న దిరిసనపల్లి, నరసాపురం గ్రామస్తులకు న్యాయం చేయాలని నిర్విరమంగా పోరాటం చేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై, నష్టపోతున్నామని ఫిర్యాదు చేస్తున్న గ్రామ బాధితులపై దాడులు చేయించిన మైనింగ్ మాఫియా, మైనింగ్ ఏడి మరియు రంపచోడవరం తాసిల్దార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ ముందు నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి, మరియు రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ వారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ. బినామీ పేరుతో క్వారీ నడిపిస్తున్నటువంటి మైనింగ్ మాఫియా మరియు స్థానిక అధికారులైనటువంటి ఎమ్మార్వో మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ మైనింగ్ ఏడి కుమ్మక్కై ఫిర్యాదులు చేస్తున్న బాధితులపై, బాధితులకు అండగా ఉన్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై దాడులు చేయటానికి ప్రోత్సహించారని, అందులో భాగంగానే సోమవారం నాడు విచారణలో భాగంగా దిరిసిన పల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మార్వో మైనింగ్ ఏడి మరియు కొంతమంది అధికారులు ఫిర్యాదుదారులు ఇల్లు చూసి ఫోటో తీసి వెళ్లకుండా ముందుగానే మైనింగ్ మాఫియాతో చర్చించుకుని కొంతమంది గ్రామస్తులకు మందు పోయించి ఫిర్యాదుదారులపై,

ఆదివాసి నాయకులపై దాడులు చేయాలని ప్లాన్ ప్రకారమే గ్రామస్తులను రెచ్చగొట్టి వెళ్లిపోయారని. అనంతరం గ్రామంలో కొంతమంది తాగిన వారు ఆడవారిని రెచ్చగొట్టి ఫిర్యాదురాలుపై మరియు వారికి అండగా నిలిచిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసులను ఆదివాసులపై రెచ్చగొట్టి దాడులు చేయించి ఆదివాసి ఐక్యతను దెబ్బతీసి ఆదివాసులను పలసన చేసి ఏజెన్సీలో మైనింగ్ దోచుకోవాలని చూస్తున్న మైనింగ్ మాఫియాకు వారికి సహకరిస్తున్నటువంటి అధికారులకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. సారా కి బిర్యానీకి మైనింగ్ మాఫియా ఇచ్చే ముడుపులకు అలవాటు పడి ఆదివాసీలు వారి చట్టాలపై వారి దాడులు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కొంతమంది ఆదివాసులు తమ తీరు మార్చుకోవాలని మాపై దాడి చేసినంతమాత్రాన మీరు గొప్పవారు అనుకుంటే పొరపాటేనని, నిరంతరం ఆదివాసి హక్కుల కోసం చట్టాల పరిరక్షణ కోసం, ఆదివాసి ఐక్యత కోసం పోరాటం చేస్తున్న మాలాంటి నాయకులపై దాడి చేయడం అంటే ఆదివాసులు వారు కూర్చున్న కొమ్మను వారు నరుక్కున్నట్లేనని ఆయన హితవు పలికారు. ఇక దాడి చేసిన వారు దాడి చేయించినవారు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. నరసాపురం మెటల్ క్వారీ వలన జరుగుతున్న నష్టానికి బాధితులకు తగు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని. ఆ క్వారీల పేరుతో జేబులు నింపుకుంటున్న అధికారులకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు. తమపై జరిగిన దాడులు వెనక అధికారులతో పాటు కొంతమంది ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు హస్తం కూడా ఉందని, దాడులు చేయించి విర్రవీగుతున్న వారికి కూడా తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ ఉపాధ్యక్షురాలు బోరగ ఎర్రమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, నాయకులు కంగాల అబ్బాయి దొర, కలుముల ప్రసాద్ దొర, చోడి ఏడుకొండలరావు, బల్లెం గంగాభవాని, పోడియం అరుణకుమారి, పాల్గొనగా భారత ఆదివాసి పార్టీ నాయకులు పండ కృష్ణమూర్తి, మద్దేటి అంజిరెడ్డి మద్దతు తెలియజేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2002, 2025 ఓటర్లు మ్యాపింగ్‌పై కలెక్టర్ సమీక్ష

గడువులోగా పూర్తి చేయకుంటే కఠిన చర్యలు
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్/జిల్లా అధికారి ఈరోజు జిల్లాలోని మూడు నియోజకవర్గాలు-అరకు, పాడేరు, రంపచోడవరం-నియోజకవర్గాల ఓటర్ల మ్యాపింగ్‌పై ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. 2002 నాటి ఓటర్ల మ్యాపింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లక్ష్యంగా, 2002 సంవత్సరంలో 35 ఏళ్లు పైబడిన ఎలక్టార్స్ 2025లో కూడా ఉన్నట్లయితే, వారందరి మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని నియోజకవర్గాల ఈ ఆర్ ఓ లు, తహశీల్దార్లు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలోని జీ. మాడుగుల, కొయ్యూరు మండలాలతో పాటు, రంపచోడవరం నియోజకవర్గంలోని వై.రామవరం ప్రాంతంలో ఎలక్టార్స్ మ్యాపింగ్ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్టు కలెక్టర్ గుర్తించారు. తక్కువ నమోదు కారణంగా పాడేరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జాయింట్ కలెక్టర్) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవంబర్ 27వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, ఈ రెండు రోజుల్లో ప్రొజనీ మ్యాపింగ్ మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. రెండు రోజుల్లో పురోగతి మెరుగుపరచకపోతే, సంబంధిత బీఎల్ఓలకు షోకాజ్ నోటీస్ ఇవ్వడంతో పాటు, ఈసీఐ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రెస్ లేని బిఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్ తదితరులు హాజరయ్యారు.

షాపులో చోరీ

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్‌లో అక్కన్న గూడ గ్రామానికి చెందిన సవర శివ గత కొన్ని సంవత్సరాలుగా చిన్న షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు షాపుని తాళం బద్దలు కొట్టి సరుకులు దోచుకుపోయారని శివ తీవ్ర ఆవేదనకు గురవుతూ తెలిపారు. తాను నిరుద్యోగినని షాప్ పై ఆధారపడి తమ కుటుంబ సభ్యులను పిల్లలను పెంచుతూ చదివించు కుంటున్నానని ఈ విధంగా నాకు నష్టం వాటిల్లడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు ద్వారా దొంగలను గుర్తించి తమ న్యాయం చేయాలని కోరారు.

మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోవాలాలకు అగచాట్లు

ప్రయాణికులు లేక ఇబ్బంది పడుతున్న ఆటోవాలాలు
రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్యపడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటోలను ప్రయాణికులు ఆశ్రయించకపోవడంతో ఆటో కార్మిక కుటుంబాలు కుదేలవుతున్నాయని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ వారపు సంతలో ఆటో కార్మిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాన్నారు. ప్రయాణికులు లేక నెలవారీ ఫైనాన్స్ కట్టుకోలేక కుటుంబాలని పోషించుకోలేక తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించుకున్నప్పటికీ అవి అందరికీ కాకుండా కొందరికే పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగితాలు ఎలా ఉన్నా ఏదో కుటుంబం గడుస్తుందిలే అని ఆటోలకు సంబంధించిన పత్రాలు సరిగ్గా లేకపోవడంతో రావలసిన 15 వేల రూపాయలు చేయి జారిపోయాయని పలువురు ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వచ్చిన 15 వేల తోనే కుటుంబం గడుస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు నాలుగు రద్దు చేసే వరకు కేంద్ర ప్రభుత్వంపై కార్మికవర్గం పోరాటం కొనసాగిస్తుందన్నారు. మండల కేంద్రంతో పాటు వారపు సంత కేంద్రాలలో ఆటో కార్మికులకు ఆటోలు పెట్టుకొనుటకు స్థలాలు లేక రోడ్డు

పక్కన దుకాణాల ఎదురుగా పెట్టుకుంటే దుకాణ యజమానులతో ఘర్షణలు జరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కేంద్రాలలో పోలీసు వారు స్పందించి ఆటోలు నిలుపు స్థలాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్నాయని దేశ నలుమూలల నుంచి కాకలు తిరిగిన కార్మిక పోరాట యోధులు విశాఖ రానున్నారని 2000 మంది ప్రతినిధులకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుందని జనవరి 4వ తేదీన ఆర్కే బీచ్ లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుందని ఈ మహాసభలకు మొత్తం కార్మిక వర్గం సహకారాలతో పాటు ఆటో కార్మికులు కూడా సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు, సంపరి రమణ, పాంగి ధనుంజయ్, శ్రీ సిద్ధి వినాయక ఆదివాసి ఆటో యూనియన్ నాయకులు, అభి, చిన్న, మరియు కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం రైతు భరోసా కేంద్రంకి ఆనుకుని, సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అత్యంత ప్రమాద కరంగా ఉంది. నిత్యం జనాలు తిరిగే ప్రదేశం ,వారపు సంత జరిగిన చోట ఎలాంటి రక్షణ కవచం ఏర్పాటు చేయకుండా వదిలి వేయడం ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆసుపత్రికి ,రైతు భరోసా కేంద్రం నకు వచ్చే వాహనాలు కారణంగా ఢీకొని ఎలాంటి ప్రమాదం జరుగుతుందని భయభ్రాంతులకు గురౌతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ రక్షణ గోడ, లేదా, కవచం ఏర్పాటు చేయాలని కోరారు.

జాతీయ ప్రచారం జెండర్ సమానత్వం కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలో జాతీయ ప్రచారం జెండర్ సమానత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లాఈగల్ తరపున ఈగల్ సభ్యులు పి కృష్ణమోహన్, ఎం.జగదీష్‌ల ఆధ్వర్యంలో ఈగల్ తరపున డ్రగ్స్ సామూహిక బహిష్కరణ చేయాలని అలాగే డ్రగ్స్ వద్దు

బ్రో నినాదంతో ర్యాలీ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కాల్ సెంటర్ 1972 గురించి కూడా అవగాహన కల్పించారు. ర్యాలీని నిర్వహించి నినాదాలు చేశారు. ఎండిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజలక్ష్మి, వెలుగు ఏపీఓ కె.భారతిలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాదకద్రవ్యాలకు అందరూ దూరంగా ఉండాలని పిలుపునిచ్చినారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా గరిమండలో గిరిజనులు ర్యాలీ

వారోత్సవాలు వద్దు ... అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు

విశాలాంధ్ర-కొయ్యూరు : మావోయిస్టు వారోత్సవాలు వద్దు గిరిజన ప్రాంతం అభివృద్ధే ముద్దు అంటూ కొయ్యూరు మండలంలో అతి మారుమూల బూధ రాళ్ల పంచాయతీ పరిధిలో గల గరిమండ వారపు సంతలో భారీ ఎత్తున చుట్టుపక్కల గ్రామాలు గిరిజనలు ర్యాలీ చేపట్టారు. మంగళవారం వారపు సంతకు వివిధ గ్రామాలు నుండి వచ్చే గిరిజనులందరూ ఐక్యమత్యంగా స్వచ్ఛందంగా మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ మావోయిస్టులారా ఎవరికోసం ఈ వారోత్సవాలు ఎందుకు నిర్మించాలి స్థూపాలు అంటూ మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుంటే గిరిజన ప్రాంత ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా మావోయిస్టు లు అడ్డుకోవడం సమన్యసం కాదని తెలిపారు. తమ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వారోత్సవాలు వంటివి మావోయిస్టులు నిర్వహించకూడదని ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముక్తకంఠంతో అన్నారు.

మెగా జాబ్ మేలా 12 కంపెనీల్లో ఉద్యోగవకాశాలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 28వ తేదీ శుక్రవారం పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, నైపుణ్య జిల్లా అధికారి డా. పి. రోహిణి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు ఇది ఒక సువర్ణావకాశం అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 12 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారెవరైనా ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులు. అర్హులైన అభ్యర్థులకు కంపెనీలు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చదువుకున్న యువతి యువకులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని డా.పి.రోహిణి సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 6302636174 లేదా 7569923256 నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి రోగులకు సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ & టెస్టింగ్ సెంటర్ ఐ సి టి సి వాహన సేవలు మరింత కీలకం కానున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ రాష్ట్ర ఎయిడ్స్ వ్యాధి లో సంచలనంగా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐ సి టి సి వాహన సేవా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఈ సంచార ఐ సి టి సి వాహనం ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్రమాలను అందించనున్నదని తెలి పారు ఈ చర్య ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ ముందడుగు చర్యగా తేలికైన యాక్సెస్ సదుపాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తు ప్రజలకు వ్యాధి పై అవగాహన పెంచేందుకు ఈ వాహనం కీలక పాత్రపోషించునున్నదన్నారు.

రంపచోడవరం జిల్లాకు గ్రీన్ సిగ్నల్..!

విశాలాంధ్ర-దేవీపట్నం/చింతూరు : గిరిజనుల చిరకాలవాంచ అయినటువంటి రంపచోడవరం ప్రత్యేక జిల్లా ప్రతిపాదన సాకార దిశగా అడుగులు వేస్తున్న మంత్రివర్గ ఉప సంఘం మంగళవారం తీసుకున్న నిర్ణయంపై గిరిజన సంఘాల్లో హర్షం వ్యక్తమవుతుంది. రంపచోడవరంలోని ఏడు మండలాలు రంపచోడవరం, మారేడుమిల్లి, వై.రామవరం అడ్డతీగల, రాజఒమ్మంగి, గంగవరం, దేవీపట్నం మండలాలతోపాటు చింతూరు డివిజన్‌లోని చింతూరు, ఎటపాక, వి.ఆర్.పురం, కూనవరం మండలాలు మొత్తం 11మండలాలే కాక పోలవరంలోని కొన్ని మండలాలు కలిపి ప్రత్యేక జిల్లాగా మంత్రివర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయం. ఇంతకుముందు రంపచోడవరం డివిజన్‌ను తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో కలుపుతారని ప్రచారం ముమ్మరంగా సాగింది. ఆ దిశగా ప్రజలందరూ అదే నిజమని భావించారు కూడా. ఆ తర్వాత గిరిజన సంఘాలలో రంపచోడవరం జిల్లా ప్రతిపాదన ముఖ్యమంత్రి కార్యాలయం వరకు చేరడంతో ఈ నిర్ణయం అనివార్యం అయింది. ఇంతవరకు కలిసిమెలిసి ఉన్న చింతూరు డివిజన్‌ను వేరుపర్చడం ను కొన్ని గిరిజన సంఘాలు జీర్ణించుకోలేకపోయాయి. అప్పుడే పుట్టుకొచ్చింది రంపచోడవరం ప్రత్యేక జిల్లా ప్రతిపాదన. సమావేశాలు, ఉద్యమాలు, నిరసనలు, ధర్నాలు, ప్రభుత్వాన్ని తాకాయి. ఫలితంగా రంప చోడవరం ప్రత్యేక జిల్లాకు మార్గం సుగమమయ్యింది.